ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 07.06.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. అంతర్జాతీయ సరిహద్దుల వెంబడి జరిగే ఆర్థిక లావాదేవీలు, ఆస్తుల అమ్మకాలు, కొనుగోళ్లపై కట్టుదిట్టమైన నిఘా ఉంచాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు.
2. సరిహద్దు వెంబడి భద్రతను నెలకొల్పేందుకు భారత్, నేపాల్ దేశాలు సన్నిహితంగా సహకరించుకుంటాయని విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు.
3. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో విమానయాన రంగ అభివృద్ధిలో భారత్ కీలక పాత్ర పోషిస్తోందని అంతర్జాతీయ విమానయాన రవాణా సంఘం -IATA తెలిపింది.
4. ఆఫ్ఘనిస్తాన్‌తో జరుగుతున్న ఏకైక టెస్ట్ మ్యాచ్‌లో, మొదటి రోజు నిన్న ఆట ముగిసే సమయానికి భారత్ మొదటి ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 368 పరుగులు చేసింది.

---------------------------------

**Amith shah**

అంతర్జాతీయ సరిహద్దుల వెంబడి జరిగే ఆర్థిక లావాదేవీలు, భవనాల నిర్మాణం, ఆస్తుల అమ్మకాలు, కొనుగోళ్లపై మరింత కట్టుదిట్టమైన నిఘా ఉంచాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. ఈశాన్య రాష్ట్రమైన త్రిపుర సరిహద్దు ప్రాంతాలకు సంబంధించి బీఎస్ఎఫ్ త్రిపుర ఫ్రాంటియర్ ప్రధాన కార్యాలయంలో అమిత్ షా అధ్యక్షతన జరిగిన సమావేశంలో హోంమంత్రి ఈ మేరకు వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా గత ఐదేళ్ల భూ రికార్డులను పరిశీలించాలని కూడా హోం మంత్రి ఆదేశించారు. మాదకద్రవ్యాలు, ఆయుధాల అక్రమ రవాణాపై తరచుగా ఆపరేషన్లు నిర్వహించాలని, మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు దోహదపడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అమిత్ షా అన్నారు. సరిహద్దు జిల్లాల్లో ఆర్థిక

క్రమశిక్షణను అవలంబించడం రాష్ట్రాల బాధ్యత అని చెప్పారు. కలెక్టర్లు, జీఎస్టీ అధికారులకు శిక్షణ ఇవ్వాలని, నకిలీ కరెన్సీపై సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాకె  సీబీడీటీ సర్వే నిర్వహించాలని షా ఆదేశించారు.

సరిహద్దు ప్రాంతాల సంపూర్ణ అభివృద్ధి, భద్రత కోసం కేంద్ర, రాష్ట్ర సంస్థల  మధ్య సన్నిహిత సమన్వయాన్ని ప్రోత్సహిస్తూ, అంతర్జాతీయ సరిహద్దుల వెంబడి అత్యున్నత భద్రతా ప్రమాణాలను  నిర్దేశించేందుకు కేంద్రం  కట్టుబడి ఉందని అమిత్ షా చెప్పారు. ఈ సమావేశానికి త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సాహా, ప్రధాన కార్యదర్శి జె.కె. సిన్హా, డీజీపీ అనురాగ్ ధంకర్, ఇతర సీనియర్ అధికారులతో పాటు ఎనిమిది సరిహద్దు జిల్లాల  మేజిస్ట్రేట్లు, పోలీసు సూపరింటెండెంట్లు హాజరయ్యారు.

**NSD**

**------------------------------**

**REV. JAISHANKAR-NEPAL FM**

నేపాల్ విదేశాంగ మంత్రి శిశిర్ ఖనాల్‌తో  విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ నిన్న న్యూఢిల్లీలో సమావేశం అయ్యారు. 2015 భూకంపం తరువాత  చేపట్టిన పునర్నిర్మాణ కార్యక్రమం కింద 72 ఆరోగ్య సౌకర్యాలను, 12 సాంస్కృతిక వారసత్వ ప్రాజెక్టులను జైశంకర్ వర్చువల్‌గా నేపాల్‌కు అందజేశారు. సరిహద్దుల మధ్య  చెల్లింపులను సులభతరం చేసేందుకు, భారత కు చెందిన యూపీఐ యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్, నేపాల్ నేషనల్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ linkageను  ఇరువూరు నేతలు సంయుక్తంగా ప్రారంభించారు. నేపాల్ కోసం 'వాయిస్ ఫస్ట్' భాషా అనువాద వేదిక నిమిత్తం జాతీయ డిజిటల్ మౌలిక సదుపాయాలను సంయుక్తంగా ఏర్పాటు చేసేందుకు డిజిటల్ ఇండియా భాషిని , ఖాఠ్మండు విశ్వవిద్యాలయం మధ్య ఒక అవగాహన ఒప్పందం  కుదిరింది.ఇరు దేశాల ప్రజల పరస్పర పురోగతి, శ్రేయస్సు ,సంక్షేమం కోసం నేపాల్‌తో కలిసి పనిచేయడానికి భారత్ కట్టుబడి ఉందని డాక్టర్ జైశంకర్ పునరుద్ఘాటించారు.

ఈ సమావేశంలో విదేశాంగ మంత్రి జయశంకర్ మాట్లాడుతూ, దేశ సరిహద్దు వెంబడి భద్రతను నెలకొల్పేందుకు భారత్ నేపాల్ దేశాలు సన్నిహితంగా సహకరించుకుంటాయని, అవసరమైన సమయాల్లో ఇరు దేశాలు ఎల్లప్పుడూ  అండగా నిలుస్తాయని అన్నారు.

**S/B - JAISHANKAR**

శక్తివంతమైన ప్రజ సంబంధాలు, సరిహద్దు అనుసంధానం, ఉమ్మడి సాంస్కృతిక, మతపరమైన సంప్రదాయాల వంటి బలమైన పునాదులతో భారత నేపాల్ దేశాలు ప్రత్యేకమైన సంబంధాలు పంచుకుంటున్నాయని  జైశంకర్ అన్నారు.  వాణిజ్యం, వ్యాపారం, పెట్టుబడులు, ఇంధనం, అభివృద్ధి సహకారం, విద్య, విపత్తు ప్రతిస్పందన సంస్కృతి వంటి రంగాలలో ద్వైపాక్షిక సంబంధాలు స్థిరంగా అభివృద్ధి చెందాయని మంత్రి తెలియజేశారు. అంకుర పరిశ్రమలు కృత్రిమ మేధా సాంకేతిక పరిజ్ఞానం, పునరుత్పాదక ఇంధనం వంటి అనేక ఇతర రంగాలలో కూడా ఈ సహకారాన్ని  ముందుకు తీసుకెళ్లే అవకాశం ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు.

**NSD**

-------------------------------

**India -IATA**

ఆసియా పసిఫిక్  ప్రాంతంలో విమానయాన రంగ అభివృద్ధిలో భారత్  కీలక పాత్ర పోషిస్తోందని అంతర్జాతీయ విమానయాన రవాణా సంఘం -IATA  పేర్కొంది. 2044 నాటికి ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో భారత దేశ విమాన ప్రయాణికుల సంఖ్య 4.1 బిలియన్లకు చేరుకుంటుందని అంచనా వేసింది.

నిన్న బ్రెజిల్ నగరంలో జరిగిన ఓ సమావేశంలో ఐఏటీఏ ఉపాధ్యక్షుడు షెల్డన్ హీ మాట్లాడుతూ.... గత కొన్నేళ్లుగా ఆసియా-పసిఫిక్ ప్రాంత విమానయాన రంగ వృద్ధికి భారత్ దోహదపడిందని అన్నారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశీయ పౌర విమానయాన మార్కెట్లలో భారత్ ఒకటని ఆయన పేర్కొన్నారు. గత ఐదు నుంచి పదేళ్లుగా ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో వృద్ధి దృఢంగా కొనసాగుతుందని..  రాబోయే దశాబ్దంలో కూడా ఇది మరింత పటిష్టంగా కొనసాగుతుందని తెలిపారు.

**NSD**

-------------------------------

**West Bengal**

పశ్చిమ బెంగాల్ లో దక్షిణేశ్వర్, కాళీఘాట్ ఆలయాలతో సహా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కీలక మతపరమైన ప్రదేశాలలో సౌకర్యాలను మెరుగుపరచడానికి బీజేపీ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సువేందు అధికారి తెలిపారు. గంగా సాగర్ మేళాను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నిర్వహించేందుకు ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభమయ్యాయని, అలాగే దక్షిణేశ్వర్, కాళీఘాట్ వంటి ప్రముఖ మతపరమైన ప్రదేశాలలో సౌకర్యాలను మెరుగుపరుస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. కోల్‌కతాలో జరిగిన ఒక కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... తారకేశ్వర్‌లో జరగబోయే శ్రావణి మేళా కోసం భారీ ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. గత 15 ఏళ్లుగా టీఎంసీ పాలనలో అభివృద్ధి కంటే బుజ్జగింపు రాజకీయాలకే ప్రాధాన్యత లభించిందని సువేందు అధికారి అన్నారు. పశ్చిమ బెంగాల్ ను ఒక ఆధ్యాత్మిక స్థలంగా అభివర్ణిస్తూ,..బుజ్జగింపులు, అరాచకం, పెట్టుబడుల కొరతతో కూడిన ఓ శకం ఇప్పుడు ముగిసిందని అధికారి అన్నారు.

**NSD**

-------------------------------

**MY BHARAT YOUTH-CONVENTION**

యువత దేశానికి అతిపెద్ద బలం అని, 2047 నాటికి 'వికసిత్ భారత్' స్వప్నాన్ని సాకారం చేయడంలో వారు అగ్రగామి పాత్ర పోషిస్తారని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవియా అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన 'యూత్ ఫర్ వికసిత్ భారత్ - మై భారత్ యూత్ కన్వెన్షన్'ను ఉద్దేశించి మాట్లాడిన మంత్రి, యువత తమ ఆకాంక్షలను, ఆలోచనలను పంచుకోవడానికి దేశ నిర్మాణంలో వారి స్వచ్ఛంద సేవా భావాన్ని చాటడానికి ఒక వేదికగా 'మై భారత్' ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రూపకల్పన చేశారని పేర్కొన్నారు.

**S/B – MANSUK MANDAVIYA**

**NSD**

-------------------------------

**NEET 2026**

నీట్ -UG 2026 పునఃపరీక్ష ప్రశ్నపత్రం లీక్ అయిందని, ముందుగానే అందుబాటులోకి వచ్చిందని సోషల్ మీడియా, మెసేజింగ్ ప్లాట్‌ఫామ్‌లలో ప్రచారంలో ఉన్న వాదనలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ -ఎన్‌టీఏ ఖండించింది. విద్యార్థులు, వారి కుటుంబాల ఆందోళనను ఆసరాగా చేసుకుని మోసాలకు పాల్పడే ముఠాలు ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని సోషల్ మీడియా పోస్ట్‌లో, ఏజెన్సీ పేర్కొంది. పరీక్షా ప్రక్రియ సమగ్రత పూర్తిగా సిద్ధంగా ఉందని, అభ్యర్థులకు నిష్పక్షపాతంగా, సురక్షితంగా పరీక్ష జరిగేలా చూసేందుకు అవసరమైన అన్ని భద్రతా ఏర్పాట్లు చేశామని ఏజెన్సీ స్పష్టం చేసింది. అభ్యంతరకరమైన ఛానెళ్లు, ఖాతాలు, కంటెంట్‌ను గుర్తించి, వాటిపై చర్యలు తీసుకునేందుకు సైబర్-క్రైమ్ అధికారులకు నివేదిస్తున్నామని ఎన్‌టీఏ తెలిపింది. NTA ధృవీకరించిన వెబ్‌సైట్ , మాధ్యమాల ద్వారా జారీ చేసిన అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని అభ్యర్థులందరికీ విజ్ఞప్తి చేసింది.

**NSD**

-------------------------------

**Public transport day**

సుస్థిర రవాణాను ప్రోత్సహించే లక్ష్యంతో, ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ -MMRDA, WRI ఇండియా సహకారంతో, మొట్టమొదటిసారిగా BKC వీక్లీ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ డే ను ప్రారంభించింది. దీని ద్వారా బాంద్రా-కుర్లా కాంప్లెక్స్ లోని ప్రయాణికులు ప్రతి శుక్రవారం ప్రజా రవాణాను ఉపయోగించుకునేలా ప్రోత్సహిస్తారు.

ఈ కార్యక్రమంలో భాగంగా దేశంలోని ప్రముఖ వ్యాపార కేంద్రాల్లో పనిచేస్తున్న వేలాది మంది ఉద్యోగులు తమ వాహనాలను పక్కనపెట్టి, మెట్రో, సబర్బన్ రైలు, బస్సులు ఇతర ప్రజా రవాణా మార్గాలలో ప్రయాణించేలా ప్రోత్సహిస్తున్నారు. MMRDA మెట్రోపాలిటన్ కమిషనర్ డాక్టర్ సంజయ్ ముఖర్జీ, ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి శుక్రవారం ప్రజా రవాణా దినోత్సవాన్ని పాటించి ఆదర్శంగా నిలవాలని ఉద్యోగులకు పిలుపునిచ్చారు.

**NSD**

-------------------------------

**U18-MEN-S-ASIA-CUP-FINAL:**

హాకీలో, భారత పురుషుల జట్టు అండర్-18 ఆసియా కప్‌ను మూడోసారి కైవసం చేసుకుంది. నిన్న కాకమిగహరాలో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఆతిథ్య జపాన్‌ను 4-1 తేడాతో భారత్ ఓడించింది. భారత్ తరఫున ఆశిష్ పుర్తి హ్యాట్రిక్ గోల్స్‌తో రాణించగా, కెప్టెన్ కేతన్ కుష్వాహ్ విజేత జట్టు తరఫున మరో గోల్ సాధించాడు. అంతకుముందు భారత మహిళల జట్టు దక్షిణ కొరియాను 3-0 తేడాతో ఓడించి కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది.

**NSD**

-------------------------------

**Prez Vp hockey**

అండర్-18 ఆసియా కప్ 2026 పోటీల్లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన భారత పురుషుల, మహిళల హాక జట్లను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సి.పి రాధాకృష్ణన్ అభినందించారు. పురుషుల జట్టు ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను కైవసం చేసుకోగా, మహిళల జట్టు కాంస్య పతకాన్ని గెలుచుకుని దేశానికి గర్వకారణంగా నిలిచిందని సోషల్ మీడియా పోస్ట్ లో రాష్ట్రపతి పేర్కొన్నారు. ఈ ఫలితాలు దేశ యువ క్రీడాకారుల అంకితభావం, క్రమశిక్షణ, పట్టుదలను ప్రతిబింబిస్తున్నాయని రాష్ట్రపతి అన్నారు.

**NSD**

-------------------------------

**EVE TEST CRICKET:**

ఆఫ్ఘనిస్తాన్‌తో జరుగుతున్న ఏకైక టెస్ట్ మ్యాచ్‌లో, నిన్న మొదటి రోజు ఆట ముగిసే సమయానికి భారత్ మొదటి ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 368 పరుగులు చేసింది. కొత్త చండీగఢ్‌లో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో కెఎల్ రాహుల్, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ సెంచరీలతో రాణించారు. సాయి సుదర్శన్ కూడా 81 పరుగులు చేసి సెంచరీని చేజార్చుకోగా, రిషభ్ పంత్

వేగంగా హాఫ్ సెంచరీ పూర్తి చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఆఫ్ఘనిస్తాన్ బౌలర్లలో మహ్మద్ సలీమ్ రెండు వికెట్లు పడగొట్టగా, జియావుర్ ఒక వికెట్ దక్కించుకున్నాడు.

**NSD**

**------------------------------**

**SHUKLA MP-I 07.06.2026**

**AMIT SHAH - BORDER**

Union Home Minister Amit Shah has called for a sharper vigil on financial transactions, construction of buildings and sale and purchase of properties along the international borders. The directive came during a meeting chaired by Mr Shah at BSF's Tripura Frontier headquarters regarding the border areas of the northeastern state. Home Minister also directed that an examination of land records of the last five years be conducted. Mr Shah said frequent operations against drug and arms trafficking must be conducted, and the entire chain of contributors to drug trafficking must be dealt with a ruthless approach. He said that ensuring financial discipline in the border districts is the responsibility of the states. Mr Shah directed that collectors and GST officials be trained, and that the Central Board of Direct Taxes (CBDT) conduct a survey on fake currency. Home Minister said that camps must be organised to train people living along the border to tackle the threats of narcotics and firearms and instructed that the presence of 'patwaris' (sentinels), local police and BSF personnel be ensured in these camps.

The meeting underscored that under the leadership of Prime Minister Narendra Modi, the Centre is firmly committed to ensuring the highest standards of security along the international borders while promoting close synergy between central and state agencies for the holistic development and safety of border areas. The meeting was attended by Tripura Chief Minister Manik Saha, Chief Secretary J K Sinha, DGP Anurag Dhankar and other senior officers along with the district magistrates and superintendents of police of all eight border districts.

**PIB/PTI/0418**

**SHUKLA MP-II 07.06.2026**

**IATA - INDIA AVIATION GROWTH**

The International Air Transport Association (IATA) has said that India is a significant player in the growth story of air traffic in the Asia-Pacific region, where the number of air passengers is projected to reach 4.1 billion by 2044.

Speaking at a briefing in the Brazilian city yesterday, IATA's Regional Vice President for Asia-Pacific, Sheldon Hee, said that India has been a significant contributor to the region's aviation growth story over the past several years. He noted that India is one of the world's fastest-growing domestic civil aviation markets. He added that growth in the Asia-Pacific region has been strong over the past five to ten years and is expected to remain robust over the next decade.

IATA represents more than 370 airlines, accounting for around 85 per cent of global air traffic. The 82nd IATA Annual General Meeting (AGM) and World Air Transport Summit are being held in Brazil from June 6 to 8.

**MANIK/PTI/0521**

**SHUKLA MP-I 07.06.2026**

**REV. JAISHANKAR-NEPAL FM**

**External Affairs Minister S. Jaishankar virtually handed over 72 health facilities and 12 cultural heritage projects to Nepal under the Reconstruction programme post 2015 earthquake, after meeting with his visiting Nepali counterpart Shisir Khanal in New Delhi. The two leaders jointly launched the linkage between UPI (Unified Payments Interface) India and the National Payments Interface of Nepal for facilitating cross-border personal remittances. Both leaders also witnessed the exchange of a memorandum of understanding (MoU) between Digital India Bhashini and Kathmandu University for co-creating the National Digital Infrastructure for a 'Voice First' Language Translation platform for Nepal. Dr Jaishankar also reiterated India's commitment to work with Nepal for the mutual progress, prosperity and well-being of the people of both nations.**

In his opening remarks during the meeting with Mr Khanal, External Affairs Minister said that India and Nepal collaborate closely to maintain security along their long and uniquely open border and the two countries

have always stood by each other in times of need. Dr Jaishankar said, India and Nepal share a very special relationship, one that is built on a strong foundation of vibrant people-to-people ties, cross-border connectivity, and shared cultural and religious traditions. He conveyed best wishes for the success of the government in Nepal. The External Affairs Minister said, there are strong complementarities between the objectives outlined by the Nepal government and the initiatives that India has taken in the neighbourhood. He said, the bilateral ties have steadily developed in areas like trade, commerce, investments, energy, development cooperation, education, disaster response, and culture. He added that today both sides have an opportunity to also take it forward in many other areas, in newer domains like startups, AI, information technology, renewable energy, and others.

In a social media post, Dr Jaishankar said, there was a detailed discussion on the unique partnership, including on development cooperation, connectivity, energy, especially hydropower development, education, health, capacity building, digital, culture and sports. He reiterated India’s commitment to work with Nepal for mutual progress, prosperity and well-being of the people of both countries.

In his initial remarks, Mr Khanal said, India is Nepal's most important partner and Nepal has placed highest priority to India. He said, Nepal and India are not merely two countries but stakeholders of a proud ancient civilization. The Foreign Affairs Minister of Nepal thanked India for fuel and fertilisers supply amid West Asia crisis.

Mr Khanal is on a three day visit to India.

**CB/ANUPAM/0520**

**SHUKLA** **MP-I** **07.06.2026**

**NTA - NEET RUMOUR**

The National Testing Agency (NTA) has refuted the claims circulating on social media and messaging platforms regarding an alleged leak, advance access, or sale of the NEET (UG) 2026 re-examination question paper. In a social media post, the agency said that such content is the work of organised cheating rackets that prey on the anxiety of students and their families. The agency asserted that the integrity of the examination process remains fully intact and that all necessary safeguards are in place to ensure a fair and secure examination for candidates. NTA

said, it is actively identifying and reporting the offending channels, accounts, and content to the concerned platforms and to cyber-crime authorities for immediate take down and action. The agency has advised candidates and parents not to engage with, pay, or forward any such message and not to fall prey to the fraudulent solicitations. The agency has also urged all aspirants to ignore the rumours and to rely solely on official communication issued by NTA through its verified website and channels.

CB/**SHIVANG/ANUPAM/0354**

**SHUKLA MP-I 07.06.2026**

**WB - RELIGIOUS SITES**

West Bengal Chief Minister Suvendu Adhikari has said that BJP government will undertake major development initiatives to upgrade facilities at key religious sites across the state such as Dakshineswar and Kalighat temples. He said, work has already commenced to elevate the Ganga Sagar Mela to international standards, while facilities at prominent religious landmarks like Dakshineswar and Kalighat will be significantly upgraded. Speaking at a programme in Kolkata, Mr Adhikari said, grand arrangements will be made for the upcoming 'Srabani Mela' at Tarakeshwar. Hitting out at the previous Trinamool Congress administration, Chief Minister alleged that West Bengal suffered from "acute lack of employment opportunities and systemic corruption" over the past 15 years. Mr Adhikari also asserted that appeasement politics had taken precedence over development during the TMC regime. Describing West Bengal as a sacred spiritual land, Mr Adhikari said the era of appeasement, lawlessness and lack of investments is now over. The Chief Minister also asserted that he has put a stop to "all sorts of hooliganism" in Bengal. Mr Adhikari emphasised that the alignment of the state government with the Centre will accelerate development, as he cited a series of central government projects being implemented in West Bengal to boost employment and infrastructure.

**PTI/0440**

**TRIPTI EP-I 06.06.2026**
**PREZ-HOCKEY**

President Droupadi Murmu has congratulated the Indian Under-18 men's and women's hockey teams for their commendable performance at the U-18 Asia Cup 2026. In a social media post, the President said that the men's team has secured the championship title, while the women's team has won the Bronze Medal, bringing pride to the nation. She said that these results reflect the dedication, discipline, and determination of country's young athletes. The President noted that the outstanding performances of the two teams would serve as an inspiration for the youth of the country.

**SHIVANG/2053**

**SHUKLA MP-II 07.06.2026**
**IND-AFG TEST CRICKET**

In the one-off Test against Afghanistan, India will resume play at 368 for 3 in their first innings on Day Two in New Chandigarh today. Centuries from KL Rahul and captain Shubman Gill, who remains unbeaten on 103, have put the Men in Blue in a strong position. Sai Sudharsan also contributed 81 before missing out on a maiden Test century, while Rishabh Pant remained unbeaten with a brisk half-century. For Afghanistan, Mohammad Saleem Sarfi claimed two wickets, while Ziaur Rahman took one wicket. Earlier, India won the toss and elected to bat first.

The one-off Test match is being played outside the World Test Championship cycle.

**MANIK/CB/0443**